సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం 29 నవంబర్ 2023 పేజీలు 8



# బాండ్ పేపర్లతో కొత్త డ్రామాకు తెరలేపిన కాంగ్రెస్

**జీవన్ రెడ్డి, భట్టి వంటి సీనియర్ నేతలూ బాండ్లు రాస్తున్నారంటే ప్రజల్లో కాంగ్రెస్ విశ్వసనీయత కోల్పోయిందనడానికి నిదర్శనం**

**కర్నాటకలో ఇలానే బాండ్లు రాసి ఒక్క హామీ అమలు చేయలేదు**

**పదవి కోసం మోసం చేయడానికి కాంగ్రెస్ నేతలు ఎంతకైనా దిగజారుతారు**

**కర్నాటకలో ఖాళీగా ఉన్న 2.6 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాహుల్ చెప్పినా ఇంకా ప్రక్రియ మొదలు కాలేదు**

**నిరుద్యోగంలో బీజేపీ పాలిత హర్యాన నెంబర్ వన్...**

**కాంగ్రెస్ పాలిత రాజస్థాన్ నెంబర్ టూ**

**బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దారుణ పరిస్థితులు**

**కేంద్రంలో ఖాళీగా ఉన్న 13 లక్షల ఉద్యోగాలను పదేళ్లుగా భర్తీ చేయడం లేదు**

**తెలంగాణ కంటే ఏ రాష్ట్రమైనా ఒక్క ఉద్యోగం ఎక్కువ ఇచ్చినా ఓటు అడగబోం**

**రాజకీయ నిరుద్యోగుల సమావేశాలతో యువతను రెచ్చగొడుతున్న కాంగ్రెస్, బీజేపీ**

**కాంగ్రెస్ మోసపు మాటలకు యువత బలికావద్దు**



నిజామాబాద్,నవంబర్28(సూర్య న్యూస్)బాండ్ పేపర్ల పేరిట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త డ్రామాకు తెరతీశారని విమర్శించారు. 137 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ ఇంత స్థాయికి పడిపోయిందన్నారు. జీవన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, దామోదర రాజనరసింహా, భట్టి విక్రమార్క వంటి పెద్ద నాయకులు కూడా బాండ్ పేపర్ రాసివ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఎంత విశ్వాసం కోల్పోయిందో చెప్పడానికి ఒక ఉదాహరణ అని స్పష్టం చేశారు. కర్నాటక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే డ్రామా చేసిందని, 223 సీట్లలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాశారని, కానీ అందులో వేటిని కూడా సంపూర్ణంగా అమలు చేయలేకపోయారని ఎండట్టారు.మంగళవారం నాడు నిజామాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బోధన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ తో కలిసి మాట్లాడారు. కర్నాటకలో మహిళలకు రూ. 2 వేల పెన్షన్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి హామీలను ఇంకా మొదలుపెట్టలేదని, పైగా విద్యుత్తు చార్జీలు పెంచారన్న వార్తలు కూడా వచ్చాయని అన్నారు. యువనిధి కింద ఇస్తామన్న మొత్తాన్ని కూడా పంపిణీ చేయడం లేదని, బియ్యం పథకానికి బియ్యం లేదని చెప్పి అది కూడా పంపిణీ చేయడం లేదని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి బస్సుల సంఖ్యను భారీగా తగ్గించారని చెప్పారు. కర్నాటక సీఎం సిద్దరామయ్య, డీకే శివకుమార్ తో పాటు సీనియర్ నాయకులు మొత్తం ఇదే రకమైన డ్రామా చేశారని, తెలంగాణలో కూడా ఇలా పత్రికల్లో ప్రకటనలు ఇస్తారని చెప్పారు. జీవన్ రెడ్డి అయితే బాండ్ పేపర్ పై గుడిలో సంతకం పెట్టారని, అంటే పదవి కోసం, ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ నాయకులు ఎంతకు దిగజారుతారనడానికి ఇది నిదర్శనమని స్పష్టం చేశారు.

కర్నాటకలో 2.6 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీయే ప్రకటించిందని, వాటిని 100 రోజుల్లో భర్తీ చేస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారని, కానీ ఇప్పటి వరకు కనీసం నియామక ప్రక్రియ మొదలుపెట్టలేదని ఎండగట్టారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం నిరుద్యోగంలో బీజేపీ పాలనలో ఉన్న హర్యాన నెంబర్ వన్ గా ఉందని, కాంగ్రెస్ పాలిస్తున్న రాజస్థాన్ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. వాస్తవాలు ఇలా ఉంటే ఆ పార్టీ నేతలు అవాకులు చెవాకులు పెలుతున్నారని ధ్వజమెత్తారు. రాజస్థాన్ లో 26.4 శాతం నిరుద్యోగం ఉందని, అంటే ప్రతి నలుగురి యువకుల్లో ఒక్కరికి కూడా ఉద్యోగం లేని దారుణ పరిస్థితి ఉందని తెలిపారు. కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటతో ప్రభుత్వాన్ని పడగొట్టుకొని బీజేపీ ప్రభుత్వన్ని తెచ్చుకున్న మధ్య ప్రదేశ లో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిపి ఇచ్చిన ఉద్యోగాలు కేవలం 21 మాత్రమేనని చెప్పారు. ఆ రాష్ట్రంలో 31 లక్షల మంది నిరుద్యోగులు ఉన్న రాష్ట్రంలో గత ఐదేళ్లలో కేవలం 21 ఉద్యోగాలు మాత్రమే ఇవ్వడం దారుణమన్నారు. తెలంగాణలో గత పదేళ్లలో 2.32 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని, 1.6 లక్షల ఉద్యోగాలు ఇప్పటికే భర్తీ అయ్యారని గుర్తు చేశారు. ప్రైవేటు రంగంలో దాదాపు 30 లక్షల ఉద్యోగాలు కల్పించామని తెలియజేశారు. తెలంగాణ కంటే ఏ రాష్ట్రమైనా ఒక్క ఉద్యోగం ఎక్కువగా ఇచ్చినా ఓటు కూడా అడగబోమని సవాలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో 13.87

# ఆరువేల కోట్లతో బాల్కొండలో అభివృద్ధి, సంక్షేమం జరిగింది..

**మళ్లీ ఆశీర్వదించండి.. మళ్లీ మీ సేవకు అంకితమవుతా..**

**మిగిలిన వారికి ఈ జనవరిలోనే కొత్త పింఛన్లు, గృహలక్ష్మీ ఇండ్లు మంజూరు చేయిస్తా..**

**రూ.20 కోట్లతో లింబాద్రి గుట్ట నర్సింహాస్వామి గుడిని అభివృద్ధి చేస్తా..**

**హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతలకు స్టీల్ పైప్‌లైన్ వేయిస్తా..**



**మీడియాతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..**

నిజామాబాద్, నవంబర్28(సూర్య న్యూస్)బాల్కొండ నియోజకవర్గానికి గత తొమ్మిదిన్నరేండ్లుగా ఆరు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించామని రాష్ట్ర ఆర్అండ్‌బీ

మిగతా 2వ పేజీ లో...

# ఇందూరు ప్రజలకు పాదాభివందనం

**నన్ను గెల్పిస్తే కబ్జాలు, కమిషన్లు, ఉండవు అభివృద్దే మా నినాదం**

**బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ**

ఇందూర్, నవంబర్ 28 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లోని బీజేపీ నాయకులు భారీ బైక్ ర్యాలి నిర్వహించారు నిజామాబాదు నగర పుర విధుల్లో గుండా భారీ ర్యాలీ తీశారు ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఇందూరు ప్రజలకు పాదాభివందనం చేస్తున్న నన్ను గగెల్పిస్తే కబ్జాలు, కమిషన్ లు ఉండవు అన్నారు ప్రతి ఒక్క కార్యకర్త ను కాపాడాకుంటాను అన్నారు మా జోలికి వస్తే బాగుండదు అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు పేదల సమస్యలు తీర్చలేని నాయకులు మనకు అవసరమా అన్నారు నగరాన్ని 9 సంవత్సరాలనుండి అర్బన్ నియోజకవర్గం లో ఎంతో మందికి బాధ పెట్టినా వాళ్ళ ఉసురు తగుల్తది అని అన్నారు మీ కమిషన్ లు కబ్జాలు ప్రజలు ఎవరు మర్చిపోలేదు అని అన్నారు నేను మీ కుటుంబ సభ్యుడిగా అన్ని విధాలుగా పిలుస్తే వచ్చేవాడిని అన్నారు కార్యకర్తలు



ఎవరు ఆదర్య పడద్దు అన్నారు నా వెంట నిలబడి ఇన్నిరోజులు ప్రచార కార్యక్రమం లో బూత్ స్థాయిలో పనిచేసిన నా కార్యకర్తలకి ధన్యవాదములు అన్నారు మీకు అండగా నేనుంటా ఇందూరు ప్రజలు సేవ చేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నారు ఇందూరు ప్రజలు 30 వ తేదీన కమలం జెండా

మిగతా 2వ పేజీ లో...

# ఆరువేల కోట్లతో బాల్కొండలో అభివృద్ధి, సంక్షేమం జరిగింది..

శాఖ మంత్రి, బాల్కొండ బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం వేల్పూర్‌లోని బీఆరెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ మీ సేవలో ఐదేండ్లు అంకితమవుతానన్నారు. మీ అందరి దీవెనలతో, కేసీఆర్ దయతో తొమ్మిదిన్నర సంవత్సరాలలో బాల్కొండ నియోజకవర్గంలో దాదాపు ఆరు వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని అన్నారు. మీ మీ గ్రామాల్లో అన్ని పనులు కూడా మంజూరు చేయబడ్డాయి.. పూర్తి చేయబడ్డాయన్నారు. అన్ని కుల సంఘాల భవనాలకు, గుడులకు, మసీదులకు, చర్చిలకు నిధులు ఇచ్చాము అని గుర్తు చేశారు. ‘ ఇవన్నీ నేను ఇష్టపడి చేశాను. ఇంకా మిగిలిన కొంత మందికి పింఛన్లు, బియ్యం కార్డులు, గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు కట్టించుకునేందుకు ఎన్నికలు కాగానే జనవరిలో ఇప్పించుకునే ఏర్పాట్లు చేస్తాను’ అని స్పష్టం చేశారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాగానే రెండు వేల రూపాయల పింఛన్ ఐదు వేలకు పెంచుతామని, పదివేల రూపాయల రైతుబంధును పదహారు వేలకు పెంచుతామని, రైతుబీమా తరహాలో భూమి లేని పేదలకు ఐదు లక్షల రూపాయల కేసీఆర్ బీమా అందిస్తామని, అర్హత గల ప్రతి మహిళకూ సౌభాగ్యలక్ష్మీ ద్వారా ప్రతినెలా మూడు వేల రూపాయలు అందిస్తామని, కంట్రోల్ దుకాణంలో దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని, ఆరోగ్య శ్రీ ద్వారా ట్రీట్‌మెంట్ ఖర్చును 15 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందని, గ్యాస్ సిలిండర్‌కు 400 కే ఇప్పిస్తామని మాట ఇస్తున్నానన్నారు. మీ దయతో మళ్లీ గెలవగానే రాబోయే ఐదు సంవత్సరాలలో భీమ్‌గల్‌లోని లింబాద్రి గుట్టపైన నింబాచల లక్ష్మీనర్సింహస్వామి గుడిని రూ. 20 కోట్లతో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తానని, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి లిఫ్టుకు ఉన్న సిమెంట్ పైప్‌లైన్ మార్చి స్టీల్ పైప్ లైన్‌గా మారుస్తానని, వేల్పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయిస్తానని, పోచంపాడ్ ప్రాజెక్టులో అద్భుతమైన పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని, బాల్కొండ గ్రామ ప్రజలు కోరుకుంటే బాల్కొండను మున్సిపాలిటీగా మారుస్తానని మాటిస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులన్నీ మీ కండ్ల ముందే ఉన్నాయని, సంక్షేమ పథకాలన్నీ కూడా మీ కుటుంబాలకు అందిన విషయం తెలిసిందేనన్నారు. పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కేసీఆర్ కిట్లు, రైతుబంధు, రైతబీమా లాంటి ఎన్నో పథకాలు అన్ని పార్టీల వారికి కూడా అందాయని, గత తొమ్మిది సంవత్సరాలుగా మీ కోసం ఇష్టపడి చెమటోడ్చిన నన్ను కారు గుర్తుకు ఓటేసి దీవించాలని ప్రార్థిస్తున్నాన్నారు. ఈవీఎంలో పై నుంచి మూడో నెంబర్‌లో తన పేరు, ఫోటో, కారు గుర్తు ఉంటుందని, కారు గుర్తు పక్కనే ఉన్న బటన్‌ను నొక్కి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

## మన ఓటు మార్పుకు నాంది

### - నీల నాగరాజ్ ముదిరాజ్ స్వతంత్ర అభ్యర్థి



కామారెడ్డి, నవంబర్ 28, సూర్య : మన ఓటు మార్పుకు నాంది కావాలని కామారెడ్డి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి నీల నాగరాజ్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండలములోని ఉగ్రవాయి, భవానిపేట్, మంథని దేవునిపల్లి, మాచారెడ్డి, బండరామేశ్వర్ పల్లి, ఫరీద్ పేట్, వాడి పలు గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నాగరాజ్ టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# బాండ్ పేపర్లతో కొత్త డ్రామాకు తెరలేపిన కాంగ్రెస్

వేల ఖాళీలు ఉన్నాయని, గత పదేళ్లలో ఒక్క ఖాళీని కూడా కేంద్రం భర్తీ చేయలేదని ఆరోపించారు. కేంద్రంలో, బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగ నియమకాలు చేపట్టకుండా ఆ పార్టీల నాయకులు తెలంగాణలో నిరుద్యోగ సమవేశాలు ఏర్పాటు చేయడం హాస్యాస్పదమని అన్నారు. అవి నిరుద్యోగుల సమావేశాలు కావని, కాంగ్రెస్ రాజకీయక నిరుద్యోగుల సమావేశాలని ధ్వజమెత్తారు. తెలంగాణ యువకులను అబద్ధాలు చెప్పి ఎందుకు రెచ్చగొడుతున్నారని ప్రశ్నించారు. కేంద్రంలో ఖాళీల భర్తీపై బీజేపీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. అమలుకు సాధ్యంకానీ అంశాలకు బాండ్ పేపర్లు రాసిస్తూ కాంగ్రెస్ నాయకులు మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మొసలి కన్నీటికి బలైతే వచ్చే ఐదేళ్లలో ప్రజలకు కన్నీళ్లు మిగులుతాయన్నది గమనించాలని కోరారు. 55 ఏళ్ల పాటు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో 6 గంటల కరెంట్ ఇస్తే కేవలం పదేళ్లుగా పరిపాలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ 24 గంటల నిరంతర విద్యుత్తును అందిస్తోందని, గతంలో 68 లక్షల వరి ధాన్యం పండితే ఇప్పుడు 3.5 కోట్ల టన్నుల వరిధాన్యం పండుతోందని, తలసరి ఆదాయం అప్పుడు రూ. 1.24 లక్షలుగా ఉంటే ఇప్పుడు రూ. 3.17 లక్షలకు చేరిందని, తెలంగాణ ఏర్పడే ముందు ఐటీ ఉద్యోగాలు 3.23 ఉంటే గత పదేళ్లలో 10 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించామని, తెలంగాణ రాకముందు 7708 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి ఉంటే... గత పదేళ్లలో 18567 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచామని వివరించారు. ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని జవహాల్ లాల్ నెహ్రూ అన్నారని, కానీ వాటిని నిర్మించడానికి కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ మనసు రాలేదని విమర్శించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో 41 రిజర్వాయర్లు నిర్మించారని, గత పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో 157 రిజర్వాయర్లు నిర్మించామని వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో 6700 కిలోమీటర్లు మాత్రమే నిర్మించారని, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 13 వేల కిలోమీటర్ల మేర నిర్మించిందని ప్రస్తావించారు. కేవలం ఐదు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని, 34 కొత్త కాలేజీలను సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని, కొత్త బీసీ, ఎస్సీ హాస్టళ్లు, ఆస్పత్రులు వంటివి గణనీయంగా పెంచామని వివరించారు. ఫ్లోరోసిస్ సమస్యను పరిపూర్ణంగా నిర్మూలించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హాయంలో13.8 శాతం మంది పేదలు ఉంటే దాన్ని5.8 శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, దారిద్ర్యరేఖ నుంచి చాలా మందిని పైకి తీసుకెళ్లడంలో విజయవంతమయ్యామని చెప్పారు. కరెంటు కోతలను మరిచిపోదామా అన్నది ఆలోచించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. గతంలో బావులు, బోర్లు, చెరువుల నీళ్లలో ఎప్పుడైనా కళకళలాడాయా అని అడిగారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉన్నదో ఆలోచించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి మూడో సారి అధికారంలోకి తీసుకొస్తారన్న విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను సరిదిద్ది కొత్త కార్డులను జారీ చేసిన తర్వాత సౌభాగ్య లక్ష్మి పథకం కింద పేద మహిళలకు రూ. 3 వేల పెన్షన్ ఇవ్వాలని, బీడీ కార్మికులతో సహా అన్ని పెన్షన్లను రూ. 5 వేలకు పెంచాలని, కటాఫ్ డేట్ తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలని సీఎం కేసీఆర్ సంకల్పించారని వివరించారు. రైతు బంధు తరహాలో పేద కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, రైతు బంధు మొత్తాన్ని రూ. 16 వేలకు పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. గల్ఫ్, ఎన్నారై పాలసీని కూడా సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ మోసపు మాటలకు యువత బలికావద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు ఎక్కడా అమలు చేయలేకపోతున్నారని, అందుకు కర్నాటకనే ఉదాహరణ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి నిరుద్యోగులు నడుం బిగించాలని కోరారు. తొలిసారి ఓటు హక్కు పొందిన వారు కచ్చితంగా ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంలో, దేశ భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఇందూరు ప్రజలకు పాదాభివందనం









పైన ఓటయాలనీ అన్నారు , కాంగ్రెస్ అభ్యర్థుల కు డిపాసిట్ రావద్దు అన్నారు నేను మీ కోసం మీ సమస్యల పరిష్కారం కోసం ఏన్నో ఏండ్లు గా పోరాటం చేశాను అన్నారు ఒక్కసారి నగర ప్రజలు ఆలోచన చేయాలి సామజిక సేవ కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉన్నానని అన్నారు కెసిఆర్ పాలనా కు చరమ గీతం పాడాలని అన్నారు షబ్బీర్ అలీ కి అర్బన్ లో స్థానం లేదు అన్నారు నిజామాబాద్ నగర ప్రజలు మేదవులు అన్నారు ఉద్యోగులు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తు కు వేయాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ నగరం లో ధన్ పాల్ సూర్యనారాయణ గారిని భారీ మెజార్టీ తో గెల్పించాలని అన్నారు సేవ కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాడు అన్నారు కాంగ్రెస్, %ఎతీం% నాయకుల కి అవకాశాలు ఇచ్చారు ఈ ఎన్నికలలో బీజేపీ కి అవకాశం ఇచ్చి సూర్యనారాయణ గారిని భారీ మెజార్టీ తో గెల్పించి మోదీ గారి బహుమతి ఇద్దాం అన్నారు ఈ కార్యక్రమం లో అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, మాస్టర్ శంకర్, చందుపట్ల వనిత శ్రీనివాస్, సుక్క మధు,మెట్టు విజయ్, పంచారెడ్డి లావణ్య, ఎర్రం సుదీర్, బంటు వైష్ణవి, బూరుగుల ఇందిరా వినోద్,ఇప్పకాయల సుమిత్ర కిషోర్,బీజేపీ మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్, రోషన్ లాల్ బోర, గడ్డం రాజు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున యువకులు, ఇందూరు ప్రజలు పాల్గొన్నారు

## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం

నిజామాబాద్, నవంబర్ 28 (సూర్య న్యూస్)రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ నియమావళిని అనుసరిస్తూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నవంబర్ 28 మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వచ్చిందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ దృష్ట్యా జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి , పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జింగ్లు తనిఖీ చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్ పి యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయించి, డ్రై డేగా ప్రకటించడం జరిగిందన్నారు.

## పోలింగ్ సందర్భంగా

## ఈ నెల 30న వేతనంతో కూడిన సెలవు

నిజామాబాద్, నవంబర్ 28 (సూర్య న్యూస్) రాష్ట్ర శాసన సభకు ఈ నెల 30 న పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 30 న గురువారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. . కాగా పోలింగ్ కేంద్రాలుగా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లుగా ఎన్నికల నిర్వహణలో భాగంగా వినియోగిస్తున్న విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 29న కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ స్థానికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

# రేవంత్ రెడ్డి రోడ్ షో



బీబీపేట్ ( సూర్య న్యూస్ ) మంగళవారం నాడు రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు.వారు మాట్లాడుతూ 30వ తారీఖు నాడు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయబెరీ మోగించాలని పిలుపునిచ్చారు. మోసపూరితమైన కేసీఆర్ ప్రభుత్వం నుండి విముక్తి కావాలంటే మీ చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు బడుగు బలహీన వర్గాలకు చేసిందేమో లేదని ఎద్దేవా చేశారు మీ బిడ్డలకు కొలువలు ఇవ్వలేదు మీకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు కట్టిన డబుల్ బెడ్ రూమ్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేడు అట్టి రాక్షస ప్రభుత్వాన్ని తుడిచి పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు తామ అధికారంలోకి వచ్చిన వెంటనే 4000 పెన్షన్ గా మారుస్తానని అది వచ్చే నెలలోనే సాంక్షన్ చేపించి ఇస్తానని మీకు మాటిస్తున్నాను అని చెప్పి హామీ ఇచ్చారు కెసిఆర్ పంచే మద్యానికి గాని డబ్బులకు గాని లొంగొద్దని హితవు పలికారు. సంక్షేమ పథకాలలో వివక్ష లేని పథకం ఏదో ఒకటి చెప్పాలని డిమాండ్ చేశారు .తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామని వివరించారు .తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అందుబాటులో ఉంటానని ,ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మండల కేంద్రానికి సమీపంలో ఉన్న జనగామ గ్రామ నివాసి ప్రముఖ పారిశ్రామికవేత్త వేణుగోపాల్ రెడ్డికి పూర్తి బాధ్యతలు అప్పగిస్తామని అతని ద్వారా సమన్వయంతో సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు .కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్ ,జనగామ సర్పంచ్ పాత రాజు , భూమగౌడ్ ,మాజీ ఎంపీటీసీ చంద్రాగౌడ్ ,కో ఆప్షన్ సభ్యులు అసిఫ్, సలీం, చందుపట్ల విట్టల్,ఉప సర్పంచ్ సాయినాథ్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగర ప్రజలారా ప్రతి పక్షపార్టీల పట్ల అప్రమత్తంగా ఉండండి...






## ....ఎమ్మెల్యే గణేష్ బిగాల

నిజామాబాద్, నవంబర్ 28 (సూర్య న్యూస్)లినిజామాబాద్ నగర ప్రజలారా ప్రతి పక్షపార్టీల పట్ల అప్రమత్తంగా ఉండలని,నగర అభివృద్ధి చూసి ఓటేయండి అని నగర ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నగర ప్రజలను కోరారు.ఈ మేరకుమంగళం ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో గల పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూగడిచిన 9 సంవత్సరాల లో శాంతి భద్రతలకు నిలయంగా నిజామాబాద్ నగరం ఉంది.ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతియుత వాతావరణం లో ప్రజలు జీవిస్తున్నారు.అభివృద్ధి విషయానికి వస్తే అభివృద్ధి మీ ముందే ఉంది.

నిజామాబాద్ చల్లగా ఉంటే చూడలేని కొన్ని పార్టీలు వాట్సాప్ లో సోషల్ మిడియా లో వదంతులు సృష్టిస్తున్నారు.నగరం లో ఒక వర్గం వారు ఇంకో వర్గం వారిపై దాడి చేశారని ఇంకొక వర్గం ఒక వైపునే ఉన్నారనే ప్రాచారాన్ని చేస్తున్నారు.నిజామాబాద్ నగరం లో 9 సంవత్సరాల లో గంగ జమున తెహజీబ్ సంస్కృతీ నెలకొంది.అధికారం లోకి రావడం కోసం ప్రజలను బలి చేస్తున్నారు.

ఎక్కడో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ లో జరిగిన సంఘటనలు మన ప్రాంతంలో జరిగియాని వీడియో లు ఫొటోలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు.ప్రజల మనోభావాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు.వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఓటు మీ ఐదు సంవత్సరాల భవిష్యత్తు ని నిర్ణయిస్తుంది.కాబట్టి అభివృద్ధి చేసిన పార్టీని గెలిపించండి.మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కోసం,అభివృద్ధి లో నిజామాబాద్ నగరం మరింత ముందుకు వెళ్ళడానికి మరోసారి నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ గారు,రెడ్కో చైర్మన్ %బాూ% అలీం గారు,ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్,సత్య ప్రకాష్,అబ్దుల్ కుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.

# పుర వీధులన్నీ గులాబీ సంద్రం..



## గణేష్ బిగాల కి మద్దతుగా కదిలిన యువత...

## పాద యాత్రకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు...

## ధర్నా చౌక్ లో జన సందోహం...




లినిజామాబాద్,నవంబర్ 28( సూర్యా న్యూస్)ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత , బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల నిజామాబాద్ నగరం లో పాద యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ...నిజామాబాద్ నగరం ల 9 ఏండ్లలో బ్రహ్మాండంగా అభివృద్ధి పనులు జరిగాయి.ఐటి హాబ్ కట్టినం...మినీ ట్యాంక్ బండ్ కట్టినం...
సమీకృత కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం కట్టినం...
అండర్ గ్రౌండ్ డ్రైనేజి కట్టినం..ేము కడుతుండే ప్రతిపక్ష పార్టీల నాయకులు కూలిపోతాయి అంటున్నారు...మేము ఐటి హాబ్ నిర్మాణం చేసి ఉద్యోగలిస్తే వాళ్లేమో ఉద్యోగాలు పోతాయ్ అంటున్నారు...9 సంవత్సరాలుగా నిజామాబాద్ ప్రశాంతంగా ఉంది అది మీ అందరికి తెలుసు.ఎలాగైనా గెలవాలని కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు...రెచ్చగొట్టే ప్రసంగాలు, సోషల్ మీడియాలో ఫెక్ వార్తలు ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలు ఒక్కటై డ్రామాలు చేస్తున్నారు.గొడవలు సృష్టించి ఓట్లు దండుకోవలని చూస్తున్నారు.రెండు పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండండి.
బి.ఆర్.ఎస్ పార్టీ అధికారం లోకి రాగానే 400 రూ.లకే వంట గ్యాస్ ని అందిస్తాము.అన్నపూర్ణ పథకం ద్వారా రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సన్న బియ్యాన్ని ఇస్తాము.ప్రతి ఇంటికి ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్లు ఉచితంగా ఇస్తాము.నిజామాబాద్ నగరం లో ప్రతి ఇంటికి 24 గం.లు మంచి నీరు అందిస్తాము..ఆర్.ఎస్ పార్టీ గెలుస్తుందని భారత దేశంలో ఉన్న అన్ని సర్వే సంస్థలు చెప్తున్నాయి.అభివృద్ధి ని ఆధారిస్తూ సంక్షేమాన్ని కొనసాగించడం కోసం నిజామాబాద్ నగరం శాంతి యుతంగా ఉండటం కోసం కారు గుర్తుకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాన.ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్,మాజీ మేయర్ ఆకుల సుజాత,సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్,సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి పడకంటి రాము పై బీజేపీ దాడికి యత్నం

ఇందూర్,నవంబర్28(సూర్య న్యూస్)నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి ప్రజల సమస్యలు తీర్చడానికి నిస్వార్థంగా ధైర్యంగా పోరాడే ఒక సామాన్యుడు పడకంటి రాము స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు.తనకు ప్రజల మద్దతు సోషల్ మీడియా లో మరియు బయట పెరుగుతుండటంతో తన వలన బీజేపీ కి రావాల్సిన ఓట్లు గానీ మెజారిటీ గానీ ఎక్కడ తగ్గుతుందో అనే భయం తో రాముకు సోషల్ మీడియాలో మద్దతు ఇచ్చే వారిని బీజేపీ అనుచరులతో బెదిరిస్తూ సపోర్ట్ ఇవ్వకుండా చేస్తున్నారు అంతేగాకుండా ఈమధ్యనే రాము బైక్ పై వెళ్తున్నపుడు ఒక హెల్మెట్ పెట్టుకున్న ఆగంతకుడు బైక్ తో వెంబడించి “మీ ఛానెల్ లో ధనపాల్ అన్న వాయిస్ ఉన్న వీడియోను డిలీట్ చేయకుంటే బాగుండదు” అంటూ వార్నింగ్ ఇచ్చి వెళ్లడం. అదే వీడియో డిలీట్ చేయాలంటూ కొన్ని రోజుల క్రితం అయితే ఏకంగా ధనపాల్ అనుచరులు మరియు బీజేపీ కార్పొరేటర్ సిద్ధార్థ రెడ్డి మరియు తనకు సంబంధించిన అనుచరులు కత్తితో పడకంటి రాము ఇంటి మీదికి వచ్చి దాడికి ప్రయత్నించారు.అయినా ఆ వీడియో తన యూట్యూబ్ ఛానెల్ నుంచి తీసేయక పోవటంతో బెదిరింపు కాల్స్ రావటంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి %ఖీ. ×.=% నమోదు చేయించారు.అప్పట్నుంచి కూడా బీజేపీ వారు ఎన్నో సందర్భాల్లో పడకంటి రామును టార్గెట్ చేస్తున్నట్లు తాను మీడియా సమావేశంలో చెప్పారు.ఒక కాలనీ రోడ్డు సమస్య పై రాము పోరాడగా ఆ డివిజన్ కార్పొరేటర్ నిర్లక్ష్యపు వైఖరితో విసిగిపోయి ఆ పార్టీ లోకల్ లీడర్స్ కు చెప్పగా వారి అందరి నిర్లక్ష్యపు మాటల్ని రికార్డ్ చేసి వీడియో చేసి తన ఛానెల్ లో పెట్టడమే తన పై దాడి కి కారణం అయిందని రాము తెలిపారు.తన ఛానెల్ వీడియో లలో ఉన్న బీజేపీ వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని పోలీసు అధికారులకు మీడియా కు సమాచారం అందించారని తెలిపారు.

## కామారెడ్డిలో అవినీతి రహిత పాలన అందిస్తా

## -బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి



కామారెడ్డి, నవంబర్ 28, సూర్య :కామారెడ్డిలో అవినీతి రహిత పాలన అందిస్తానని, ప్రజలు ఆలోచించి ఓటువేసి గెలిపించాలని బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఇవాళ కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డులలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 10 వేల మంది నిర్వహించిన ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. అవినీతి రహిత కామారెడ్డి కోసం తాను తపిస్తున్నానన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ గెలిస్తే కామారెడ్డిలో ఉండే పరిస్థితి లేదని, తాను ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటాన్నారు. భూ కబ్జాల నుంచి కామారెడ్డి విముక్తి కావాలన్నారు.స

# ఆర్మూర్ లో.....ఇప్పటి నుండి ఒక లెక్క...ఇప్పుడు ఒక లెక్క..





## ఆర్మూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

## -6 గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ పై సంతకం చేసి, ప్రజలకు వివరించిన వినయ్ కుమార్ రెడ్డి...

## - బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వేర్వేరు కాదు.. రెండు ఒక్కటే మోసపూరిత ఎమ్మెల్యేను తరిమికొట్టండి...

## పెర్కిట్ కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి..

నిజామాబాద్, నవంబర్ 28 (సూర్య న్యూస్)ఆర్మూర్ మండలం లోని పెర్కిట్ చౌరస్తా లో కార్నర్ మీటింగ్ లో భాగంగా కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి మాట్లాడుతూ... ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఆర్మూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా, మోసపూరిత బి ఆర్ ఎస్ పార్టీని గత పది సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూమ్ అయినా ఇల్లు నిర్మించి ఇచ్చిందా, అలాగే కరోనా సమయంలో ప్రజలను ఆదుకుందా, నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించిందా ఏ ఒక్క హామీలను కూడా నెరవేర్చని ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వెయ్యకండి అని ఆయన అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గం ప్రజలను ఈ ఎమ్మెల్యే ఎంతో మోసం చేశాడని అన్నారు.ఎదురుతిరిగితే కేసులు పెట్టాడని, అహంకారంతో ఆర్మూర్ నియోజకవర్గంలో దౌర్జన్యాలు చేసి భూకబ్జాలు చేశాడని అన్నారు, ప్రస్తుత ఆర్మూర్ ఎమ్మెల్యే ఆర్టీసీ కి 7 కోట్లు బకాయి ఉన్నాడని ఆరోపించారు. నిరుద్యోగులను బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ భృతి ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టిందని,నిరుద్యోగులకు ఇప్పటికి నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి ఒక్క లక్ష ఎనభై రెండు వేలు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం వేస్తామని ఆయన తెలిపారు. ప్రజల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధికారంకు రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి బాండ్ పేపర్ పై సంతకం చేసి ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారంటీల పథకాలను ఆయన వివరించారు. మొదటిది మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల 2500 రూపాయలు, 500 కి గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయలు, స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా 15000 రైతులకు, కౌలు రైతులకు ఇస్తామని, అలాగే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000, అలాగే వరి పంటకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు, చేయూత పథకం కింద 57 సంవత్సరాలు నిండిన, అర్హత ఉన్న వృద్ధులు అందరికీ నెలవారి పింఛన్ 4000 రూపాయలు ఇస్తామని, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కింద పది లక్షల రూపాయలు ఇస్తామని, ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే ఎక్కడైనా ఏ హాస్పిటల్ అయినా వెళ్లొచ్చని అన్నారు. యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇస్తామని ఆయన అన్నారు. కార్నర్ మీటింగ్లో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేశపూర్ లో డాక్టర్ భూపతిరెడ్డి ప్రచారం..







ఇందూరు ,నవంబర్ 28 (సూర్య న్యూస్)నిజాంబాద్ రూరల్ నుండి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ భూపతిరెడ్డి మంగళవారం నిజామాబాద్ మండలం రూరల్ లో ప్రచారం నిర్వహించారు..కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 మేనిఫెస్టో ను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు..

## ప్రజలు అలోచించి ఓటు వేయండి.....



రుద్రూర్ సూర్య న్యూస్ నవంబర్ 28 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అలోచించి ఓటు వేయాలని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలోని పలు వార్డులలోని ప్రధాన వీధుల గుండా పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రచార ర్యాలీ నిర్వహించారు. అలాగే బీఆర్ ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు. అదేవిధంగా బీఆర్ ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన వివరించారు. ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్, జడ్పిటిసి నారోజీ గంగారాం, బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పత్తి రాము, గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కార్తీక పౌర్ణమి దీపోత్సవం





పిట్లం,నవంబర్29,(సూర్య మేజర్ న్యూస్) మండల కేంద్రంలో గల అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీక్షేత్రం నాచారం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధుసూధనానంద సరస్వతీ స్వామి హాజరయ్యారు.సాయంత్రం ఆలయంలో గల మహాశివుడికి స్వామి కరకమలములచే అభిషేకం నిర్వహించారు.అనంతరం సామూహిక దీపోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని స్నేహమిత్ర బృందం వారు ఏర్పాటు చేశారు.అనంతరం స్వామి వారు తన ప్రవచానాన్ని ఇచ్చారు.కార్యక్రమం అనంతరం భక్తులకు మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు అని అయ్యప్ప సేవ సమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అందరికీ జై కొడుతున్న జనం...

## అంతుచిక్కని ఓటరు నాడి...

## అయోమయంలో అభ్యర్థులు...

ఆర్మూర్ నవంబర్ 28 (సూర్య న్యూస్): ప్రజల్లో వచ్చిన 'మార్పు' అవగాహనో....నాయకుల ప్రలోబాల లోపమో తెలియదు కానీ....అభ్యర్థుల గెలుపు ఓటమిలను అంచనా వేయడంలో అంతు చిక్కని ప్రశ్నలా మారింది. ఓటరు నాడి పసి కట్టలేని పరిస్థితి నెలకొంది. అంతరంగంలో దాగి ఉన్న మనసు తెలుసుకోవడం ఎవరి తరంకాదనే నానుడి సామెత తెలిసిందే..ఆర్మూర్ నియోజకవర్గ అసెంబ్లీ బరిలో ప్రధానమైన మూడు పార్టీలు బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ లకు చెందిన అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. కాంగ్రెస్ నుండి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి టిఆర్ఎస్ నుండి ఆశన్న గారి జీవన్ రెడ్డి బిజెపి నుండి పైడి రాకేష్ రెడ్డిలు ఎమ్మెల్యే పదవి కోసం ఆశిస్తున్న విషయం విధితమే. అయితే ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలని లక్ష్యంతో ప్రచారం ముమ్మరం చేశారు. ప్రజాబలం కోసం నాన్న రీతిలో ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. కాగా ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీలైన టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజాబలం కోసం పోటీపడుతున్నారు. ఎవరు ఎక్కువ మందిని సమకూర్చి ప్రచారం చేస్తే ఓటర్లను ప్రభావితం చేయొచ్చని భావిస్తున్నారు. అయితే ర్యాలీలు, రోడ్ షో, గ్రామాల్లో ప్రచారం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కాగా ఏ పార్టీకి చెందిన అభ్యర్థి ప్రచారం నిర్వహించినా వేల సంఖ్యలో మహిళలు, పురుషులు తండోప తండాలుగా తరలివస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తే వచ్చిన జనం, కాంగ్రెస్, బిజెపి పార్టీ సభలు, సమావేశాలకు తరలివస్తున్నారు. దీంతో బరిలో నిలిచిన అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. ఏ పార్టీ వారు పిలిచిన తరలివస్తున్న ప్రజలు ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారనేది అందరిలో వినిపించే ప్రశ్నలా మారిందని చెప్పుకుంటున్నారు. ఒక కుటుంబానికి చెందిన వారు మూడు పార్టీలకు చెందిన అభ్యర్థుల ప్రచారానికి వెళ్లి రావడం అర్థం కాని ప్రశ్నల మిగులుతోంది. అసలు ఏ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తారో తెలియని భయానికి గురవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజల నాడి పసికట్టలేని పరిస్థితిలో నెలకొన్నాయని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. కాగా డబ్బు వ్యవహారమే దీనంతటికీ కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రధానమైన మూడు పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు ఓటమిలను అంచనా వేసుకుంటూ తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ ఓటరు నాటి మాత్రం అంతుచిక్కకుండా ఉందనేది వాస్తవిక విషయంగా మారింది. ఏదేమైనా ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడక తప్పదు మరి.

# తప్పిదాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ తుది ఏర్పాట్లు







## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## పోలీస్ కమిషనర్ తో కలిసి కౌంటింగ్, డిస్ట్రిబ్యూషన్

## సెంటర్ల పరిశీలన

నిజామాబాద్, నవంబర్ 28 (సూర్య న్యూస్)రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తుది ఏర్పాట్లలో ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు సీఎస్ఐ కాలేజీలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను కలెక్టర్ మంగళవారం పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, ఇతర రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం సరిపడా సంఖ్యలో కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లేందుకు వీలుగా వాహనాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలోనే ఈ.వీ.ఎం ల పనితీరు గురించి ప్రయోగాత్మకంగా వివరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్ లిస్ట్ ప్రకారంగా పోలింగ్ సామాగ్రిని కట్టుదిట్టమైన భద్రత నడుమ సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వెళ్లేలా పర్యవేక్షణ జరపాలని, పొరపాట్లకు తావిచ్చి అనవసర ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని హితవు పలికారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూంలను పరిశీలించి పలు మార్పులు, చేర్పులను సూచించారు. ప్రధానంగా, భద్రతాపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి కెమెరాలను అమర్చి, బందోబస్తు సిబ్బందితో పాటు అభ్యర్థులు, వారి ఏజెంట్లకు కేటాయించే గదులలో మానిటర్లను అమర్చి నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్లకు రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ, ఓటింగ్ పూర్తయిన మీదట తిరిగి పోల్డ్ ఈవీఎం లు స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చడం, అనంతరం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియలన్నీ ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సాఫీగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీ జయరాం, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ఆర్మూర్ నియోజకవర్గంలో మహిళ ఓటర్లే కీలకం..



## గెలుపు ఓటమిలను నిర్ణయించేది సత్తా వారికే..

ఆర్మూర్ నవంబర్ 28 సూర్య (న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గంలో ఈనెల 30 వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల్లో అలజడి మొదలైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ బీఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు ఎవరి దారిలో వారు ఎన్నికల ప్రచారాలు ముమ్మరం చేశారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు సంధిస్తూ ప్రత్యర్థులపై మాటలతో విరుచుకుపడుతున్నారు.కాగా ఆర్మూర్ నియోజకవర్గంలో మొత్తం 2,10,217 ఓట్లు ఉన్నాయి. ఇందులో 1లక్ష 11.వేలు స్త్రీలు, 90 వేల 217 పురుషుల ఓట్లు ఉన్నాయి. దీంతో నియోజకవర్గంలో మహిళా ఓటర్లు పై చేయిగా కనిపిస్తున్నారు. అయితే కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ అభ్యర్థులు మహిళ ఓటర్లను ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళ ఓటర్లను మభ్య పెట్టి ఓట్లు రాబట్టుకోవాలనే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. అధికార పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, రాకేష్ రెడ్డిలు ఆరోపణలు కురిపిస్తున్నారు. అధికారం చేతిలో ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహించాలనివిమర్శించారు.అర్హులైన వారికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందకుండా చేయడంలో ముందు వరుసలో ఉన్నాడని వినయ్ రెడ్డి ఎద్దేవా చేశారు.నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా నిలిచాయని ఆరోపించారు. రెండో విడత దళిత బంధు, బీసీ, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ బందు తదితర సంక్షేమ పథకాలు అందకుండా చేయడంలో జీవన్ రెడ్డి సిద్ధహస్తుడని ఘాటుగా విమర్శించారు. చేసిన అభివృద్ధి పనుల్లో వచ్చిన కమిషన్లతో కడుపు నింపుకున్నాడని ఆరోపించారు.ఆర్మూర్ పట్టణ నడిబొడ్డులో ఆర్టీసీ స్థలంలో షాపింగ్ మాల్ కాంప్లెక్స్ నిర్మాణం అధికార దాహానికి నిదర్శనమని బిజెపి అభ్యర్థి. పైడి రాకేష్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా ఆర్మూర్ నియోజకవర్గంలో అసైన్డ్ భూములను సైతం వదలకుండా ఆయన గుప్పిట్లో పెట్టుకున్నాడని పేర్కొన్నారు.ఆర్మూర్ లో రౌడీ. శాసించే దిశగా మహిళలు ఉన్నారని పరిశీలకులు పేర్కొంటున్నారు.